జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
మంగళవారం 28, జనవరి 2025 పేజీలు 10



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



9లో..

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ సత్య శారద
- బోర్డు ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలి

వరంగల్ సిటీ, జనవరి 27(ప్రజాజ్యోతి): ఫిబ్రవరి 3 నుండి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రయోగ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించడానికి జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలనీ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ఆదేశించారు. సోమవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ ప్రయోగ పరీక్షలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఇంటర్మీడియేట్ బోర్డు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 3 నుండి జిల్లాలో ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రారంభించబడుతాయని, నాలుగు విడుతల్లో జరిగే పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

6లో..



# గూడూరులో రక్తసిక్తమైన రహదారి

- గూడూరు శివారులో టాటా ఏసీ,ఆర్టీసీ బస్సు "ఢీ"
- వంగపల్లి గ్రామంలో కూలీ పనులు చేసుకొని వెళుతుండగా ఘటన
- టాటా ఏసీలో 20 మంది,10 మందికి తీవ్రగాయాలు
- ఒకరు మృతి, ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏసిపి తిరుమల్



2 లో..

కమలాపూర్ జనవరి 27 ప్రజా జ్యోతి న్యూస్ రోడ్డు నియమాలు పాటిస్తున్నారో... లేక తుంగలో తొక్కుతున్నారో తెలియదు కానీ, అభం శుభం తెలియని అమాయక ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు విడుస్తున్నారు.కూలీ పనులు చేసుకుని జీవనం గడుపుకుందామని,ఎంత దూరమైనా వెళ్లి పనులు ముగించుకొని నాలుగు రూపాయలు వెనకేసుకుని పొట్ట జీవుడా అనుకుంటూ బ్రతికి పని చేసుకుని ఇంటికి వెళదామనుకొని వెళ్లేసరికి మార్గమధ్యలో ప్రమాదాలకు గురై రక్తసిక్తమై తనువు చాలించే పరిస్థితులు తలెత్తుతున్నాయి.



# బడుగు బలహీన వర్గాలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తి

**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**పాలకుర్తి జనవరి 27 ( ప్రజా జ్యోతి )** బడుగు బలహీన వర్గాలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో వారు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన నూతన క్యాలెండర్ ను సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి, వారి త్యాగాలను మరువ లేనివని గౌడ కులం



నైపుణ్యాలకు,వారసత్వ సంపదకు తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకత ఉందన్నారు.గౌడ కుల సమాజం ప్రతిష్టాత్మకమైన భూమికను నిర్వహించిందని, ఆర్థికంగానే కాకుండా సామాజిక అభివృద్ధిలో కీలకంగా నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులం సంక్షేమానికి కృషి చేస్తోందని, కుల వృత్తులు, గౌడపల్లి నిర్మాణాలు,అభివృద్ధి కార్యక్రమాలకునిధులు మంజూరు చేస్తామన్నారు.గౌడ కుల యువత నాయకులు చరిత్రను స్మరించుకొని, సమాజ సంక్షేమం కోసం విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ కుల సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్థులు, మరియు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# గూడూరులో రక్తసిక్తమైన రహదారి



మొదటి పేజీ తరువాయి

దీనికి కారణం రోడ్డు భద్రతా.. లేక వాహనాల తప్పిదమా తెలియదు కానీ.. సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదానికి మండలంలోని ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడిన పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళితే.. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామ శివారులో టాటా ఏసీ, ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో సుమారు పదిమందికి తీవ్ర గాయాల ఒకరు చనిపోయిన పరిస్థితి నెలకొంది. హసన్ పర్తి మండలం మునిపల్లి గ్రామానికి చెందిన సుమారు 24 మంది కూలీలు కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామానికి కూలి పనుల కోసం వచ్చారు.పనులు ముగించుకుని తిరిగి వంగపల్లి గ్రామం నుండి గూడూరు గ్రామ శివారులోకి వెళ్ళగా ఆర్టీసీ బస్సు ఎదురు రావడంతో టాటా ఏసీని డ్రైవర్ ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో టాటా ఏసీ నుజ్జు నుజ్జయింది.టాటా ఏసీ లో ఉన్న కూలీలు వెనకబాడీ ఎగిరి పడడంతో పదిమంది కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కమలాపూర్ సిఐ హరికృష్ణ క్షణాల్లో ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను హనుమకొండలోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రత్యేక చికిత్స అందించారు.మునిపల్లి గ్రామానికి చెందిన మహిళ హుస్సేన్ బి మౌలానా మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఆర్టీసీ డ్రైవర్ బొట్ల మహేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టాటా ఏసీ డ్రైవర్ ఎస్.కె అబ్దుల్ పై కేసు నమోదు చేసినట్లు కమలాపూర్ సిఐ హరికృష్ణ పేర్కొన్నారు. పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది.



పొట్టకూటి కోసం ఊర్లు తిరుగుతూ ఇంటికి వెళ్లే క్రమంలో ఎలాంటి వాహనాల్లో తిరుగుతున్నారో తెలియక చావు అంచుల వరకు కొంతమంది వెళుతూ మరికొంతమంది ప్రాణాలు విడుస్తూ నిత్యం కుటుంబాలను చిన్న భిన్నం చేసుకుంటూ దుర్భరమైన జీవితం గడుపుతున్న జనాల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ గ్రహించి ఎలాంటి వాహనాలు వినియోగిస్తూ కూలీ పనులకు వెళు_న్నారో.. గమనిస్తూ నిత్యం మానిటరింగ్ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తే ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టొచ్చని పలువురు విశ్లేషిస్తున్నారు. జరిగిన ప్రమాదంలో తప్పు ఆర్టిసి అధికారులద.. లేక ఆర్టిఏ అధికారులుదా..? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా పటికి అభం శుభం తెలియని అమాయకపు ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు విడుస్తున్న పట్టించుకోవడం లేదని గూడూరు నుండి హనుమకొండ వరకు ప్రత్యేక రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## 7న హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు వెయి గొంతులు సభకు మాస్ మద్దతు

**మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్**

**వర్ధన్నపేట జనవరి 27 (ప్రజా జ్యోతి ):** మాదిగ మాదిగ ఉప కులాలు అన్ని రంగాలలో అన్యాయానికి గురవుతున్నారని. మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని హంటర్ రోడ్డు ప్రాంతంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరంలో జరగనున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తలపెట్టిన లక్ష డబ్బులు, వెయి గొంతులు భారీ సభకు మాదిగల ఐక్య సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతూ సభ విజయవంతం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం సంఘం తరపున హర్షం వ్యక్తం చేస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఏ బి సి డి వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇమ్మడి పవిత్రన్ నాయకులు ధర్మారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## పద్మశాలి భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తా, జి ఎస్ ఆర్

**శాయంపేట జనవరి 27 ప్రజా జ్యోతి :** మండలంలోని పత్తిపాక గ్రామంలో పద్మశాలి భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానాని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం పద్మశాలి కులస్తులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించారు.కులసంఘం భవనం గురించి వివరించి అదనంగా మరిన్ని నిధులు కావాలని ఎమ్మెల్యేను కోరగా కేటాయిస్తునట్లు స్పష్టం చేశారు. దీంతో పద్మశాలి కులస్తులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు ఒకచోట కూర్చొని వారి సమస్యలను పరిష్కరించుకోవడానికి ఈ భవనం తోడ్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కందగట్ల ప్రకాశం,చేనేత సహకార సంఘం అధ్యక్షులు గుర్రం రమేష్, కులస్తులు కందగట్ల సూర్యనారాయణ,గుర్రం కుమారస్వామి,కందగట్ల తిరుపతి, బంక ప్రవీణ్,కందగట్ల నవీన్,రాజమొగిలి,బంక భిక్షపతి,కందగట్ల శ్రీధర్,చంద్రప్రకష్, శివరాజు,వెంకటేష్, చిమ్మని శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

**తొర్రూరు, జనవరి 27 ( ప్రజా జ్యోతి )**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ), మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్న డిమాండ్ చేశారు. టీయూసిఐ రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా సోమవారం తొరూర్ మున్సిపల్ ఆఫీసు ముందు కార్మికుల ధర్నా నిర్వహించి కమిషనర్ శాంత కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ 2016 లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పులు నేటికీ ఎందుకు అమలు చేయడం లేదని వారు అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకులు ధరలను దృష్టిలో పెట్టుకొని కార్మికుల వేతనాలు ప్రతినెల ఐదో తారీఖున ఇస్తూ 26000 ఇవ్వాలని అన్నారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ కార్మికుల జీవితాలను కొవ్వొత్తిలా కరిగించుకుంటున్న మున్సిపల్ నీ పర్మినెంట్ చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంగళపల్లి రామస్వామి,నాయకులు కుమార్,ఉప్పలయ్య ,చంద్రమ్మ శివ ,నరసింహ, సోమయ్య శేఖర్, మురళి,రాములమ్మ, నరసమ్మ ,యాకమ్మ, సోమక్క తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న గుమ్మడి

**మంగపేట, జనవరి 27(ప్రజా జ్యోతి ):**మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీసీ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు సోదరుడు చౌలం నర్సింహారావు ఆదివారం గుండెపోటుతో మరణించారు. అయన స్వగృహం నడిమిగూడెం లో జరిగే అంత్యక్రియలకు మాజీ జడ్పిటీసి, కాంగ్రెస్ ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య హాజరై నివాళులు అర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో వెంగల బుచ్చి రెడ్డి, సారయ్య, మాజీ యంపిటిసి చౌలం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# బహుజన యువత రాజకీయాల్లోకి రావాలి

**– బీఎస్పీ నాయకులు తడికల శివకుమార్**



**వెంకటాపురం,జనవరి 27 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా,వెంకటాపురం మండలం బహుజన యువత రాజకీయాల్లోకి రావాలని బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జి భద్రాచలం నియోజకవర్గం అదనపు ఇన్చార్జి తడికెల శివకుమార్ అన్నారు.వెంకటాపురం మండల పరిధిలోగల ఆలుబాక గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం పార్టీలో నూతన వ్యక్తుల చేరికల కోసం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో శివకుమార్ మాట్లాడుతూ..పార్టీలో చేరిన నాయకులకు పార్టీ సిద్ధాంతం ప్రకారం దిశా నిర్దేశం చేశారు.బహుజన సమాజ్ పార్టీలో జనాభా దమాషా ప్రకారం అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.ఎవరు ఎంత జనాబో వారికి అంత అనేది బహుజన్ సమాజ్ పార్టీ నినాదంగా పేర్కొన్నారు. రాజ్యాంగమే మేనిఫెస్టోగా కలిగిన ఏకైక రాజకీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని వివరించారు.సర్వజనహితాయ సర్వజన సుఖాయ అనేది పార్టీ సిద్ధాంతమని పునరుద్ఘటించారు.అనంతరం ఆలుబాక గ్రామానికి చెందిన యువకులను పార్టీ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు.నూతనంగా పార్టీలో చేరిన సొల్లేటి గణేష్,బొల్లె సతీష్,కంతి నేత్రనంద్ కుమార్,సబ్కా సాయికుమార్ లకు అభినందనలు తెలియజేశారు.బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ప్రేరణతో బహుజన యువత రాజకీయాలు చేయాల్సిందే నని ఉత్సాహాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్,నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధి జనగం కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**వెంకటాపురం,జనవరి 27 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో సోమవారం మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ను స్థానిక తహశీల్దార్ లక్ష్మీరాజయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆ సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు ధనపనేని.వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు జక్కుల.శ్యామ్ పాల్గొని మాట్లాడారు.మున్నూరు కాపు లు అన్నిరంగాలలో ముందంజలో ఉండాలన్నారు. ఆనంతరం మండల తాహసీల్దార్ లక్ష్మిరాజయ్యను మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళ కొ ఆర్డినేటర్ పిల్లల లీలరాణి,నాయకులు దాసరి నారాయణరావు,దేవరకొండ ధనలక్ష్మి,పెనుమచ్చ మాధురి,కూసం సాభం,జొన్నల



నాగేశ్వరావు,రంగయ్యనాయుడు,సుంకరనానాజీ,తోటపూర్ణ,పడలరమేష్,బాసని రమేష్,వెంకట్రావు,ప్రసాద్ పాల్గొన్నారు.

## మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం..!

**–పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**సంగెం,(ప్రజాజ్యోతి):** స్వయం సహాయక మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున మండలంలొని నల్లబెల్లి గ్రామంలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..స్వయం సహాయక సంఘాలకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ భూములలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని ఎంపిక చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటును ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని,సోలార్



విద్యుత్తు అందుబాటులోకి వస్తే,పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.మహిళా సంఘాల గ్రూపులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలనే గొప్ప ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్కో డిస్టిక్ మేనేజర్ మహేందర్ రెడ్డి,అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కానింగ్ సెంటర్లు నిర్వహించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,జనవరి 27.** ప్రభుత్వ నిబంధనలో ప్రకారం జిల్లాలో స్కానింగ్ సెంటర్లు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ,కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్ తెలంగాణ ఆదేశానుసారం, పిసిపిఎన్డిటి అడ్వైజరీ కమిటీ



సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో స్కానింగ్ సెంటర్లను నిబంధనల మేరకు నిర్వహించాలని ఆదేశించారు స్కానింగ్ సెంటర్లను తనిఖీల్లో గుర్తించిన ఫార్మ్ ఆఫ్ ఆడిటర్లను స్కానింగ్ సెంటర్ల వివరాలపై చర్చించారు నిబంధనలను విస్మరించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు. అబార్షన్లు జరిగే ఆసుపత్రులు,స్కానింగ్ సెంటర్ లపై నిగా పెట్టాలని తెలిపారు. ప్రతినెల విధిగా ఎం టి పి వివరాలను తెలియజేయాలని సూచించారు ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి గైనకాలజిస్ట్ లు పీడియాట్రిషన్,సోషల్ వర్కర్లు, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు..

## గణతంత్ర వేడుకలకు రాష్ట్రపతి ప్రత్యేక ఆహ్వానితుడిగా వరంగల్ వాసి

**– దక్షిణాది రాష్ట్రాల నుండి హాజరైన ఏకైక వ్యక్తి**



**వరంగల్ సిటీ, జనవరి 27 (ప్రజాజ్యోతి):** న్యూఢిల్లీలో జనవరి 26న జరిగిన గణతంత్ర వేడుకల పరేడ్ కు వరంగల్ వాసి విశ్రాంత ఆర్మీ ఉద్యోగి సిరిమల్ల రాజేంద్రప్రసాద్(రాజు) ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం నుండి ప్రత్యేక ఆహ్వానం అందింది. గణతంత్ర వేడుకల పరేడ్ కు వివిధ రాష్ట్రాల నుండి ఐదుగురు వ్యక్తులు ఎంపికయ్యారు. అందులో దక్షిణాది రాష్ట్రాల నుంచి ఎంపికైన ఏకైక వ్యక్తి నగరంలోని మడికొండకు చెందిన రాజేంద్రప్రసాద్ హాజరై వరంగల్ ఖ్యాతిని దేశవ్యాప్తంగా వ్యాప్తి చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ మరియు సాయంత్రం రాష్ట్రపతి భవన్ లో జరిగే ఏట్ హెూమ్ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈయన 2008లో ఆర్మీ నుండి ఉద్యోగ విరమణ పొందారు. ప్రస్తుతం ఆయన తాడ్వాయి మండలం కెనరా బ్యాంక్ లో క్యాషియర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తనను ఎంపిక చేయడం పట్ల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఓరుగల్లు నుంచి రాజేంద్రప్రసాద్ ఢిల్లీ గణతంత్ర వేడుకలకు హాజరు కావడం పట్ల పలువురు నగరవాసులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.


## ఆవునూరి బుచ్చయ్య కు పరామర్శ

**వరంగల్ సిటీ, జనవరి 27 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన శాలివాహన (కుమ్మర) కుల పెద్దమనిషి ఆవునూరి బుచ్చయ్య అనారోగ్యానికి గురై నగరంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు సోమవారం హాస్పిటల్ కి వెళ్లి బుచ్చయ్యను పరామర్శించారు. త్వరగా కోలుకోవాల ని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కర్నె రవీందర్ మరియు శాలివాహన సంఘం బాధ్యులు ఆవునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నందీశ్వర స్వామికి పంచామృతలతో అభిషేకం

**ఐనవోలు జనవరి 27 (ప్రజా జ్యోతి ):** ఐనవోలు శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానము నందు బహుళ త్రయోదశి సందర్భంగా ప్రదోషకాలం లో శ్రీ నందీశ్వర స్వామికి పంచామృతాలతో అభిషేకం చేయడం జరిగినది. ఏక కాలం లో శ్రీ స్వామి వారికి మరియు నందీశ్వరునికి హారతి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్,ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ,నరేష్ శర్మ, జూ.అసిస్టెంట్ అద్దంకి కిరణ్ కుమార్ మరియు భక్తులు అర్చక సిబ్బంది పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు..



## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**టేకుమట్ల జనవరి 26 ప్రజాజ్యోతి న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సిపిఎస్ కు బదులుగా ప్రవేశపెట్టిన యునిఫైడ్ పెన్షన్ స్కీమ్ యుపిఎస్ ని వ్యతిరేకిస్తూ,రాష్ట్ర ప్రభుత్వంయుపిఎస్ లో చేరొద్దని,ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఓపిఎస్ ఇవ్వాలని,సోమవారంఎమ్మార్వో విజయలక్ష్మి కి పిఆర్టియు.టిఎస్ మండల అధ్యక్షులు ఎండి హకీమ్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పప్పుల సునీల్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మియాపురం జగన్నాథం,రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట మహేందర్,జిల్లా ఉపాధ్యక్షులు మేకల సదయ్య,జిల్లా ఉపాధ్యక్షులు కలాల ముత్యంరెడ్డి,మండల అసోసియేట్ అధ్యక్షులు సోమిడి స్వామి,మండల మహిళా ఉపాధ్యక్షురాలు వరికోలు ఉమాదేవి, మండల కార్యదర్శి సంగినేని పృథ్వీరాజ్, ఉపాధ్యాయులు రవీందర్,శ్రీనివాస్ పాల్గొన్నారు.



## రాజ్యాంగ రూపకల్పనకు అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్

**పాలకుర్తి ఎమ్మెల్యే : మామిడాల యశస్విని రెడ్డి**

**కొడకండ్ల / జనగామ, జనవరి 27 ( ప్రజా జ్యోతి ) :** బ్రిటిష్ పాలనకు ముందు భారతదేశానికి రాజ్యాంగం లేదని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత స్వతంత్ర అనంతరం తన స్వ హస్తాలతో వ్రాసిన రాజ్యాంగం ద్వారానే నేడు సంపూర్ణ స్వేచ్ఛ, లౌకికత్వం, సమానత్వం ప్రజలే పాలకులుగా నేడు కొనసాగుతున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం కొడకండ్ల మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గా ప్రసిద్ధి చెంది భారత ప్రథమ న్యాయ శాఖ మంత్రిగా స్వయంకృషి, స్వీయ ప్రతిభతో దేశంలో అత్యున్నత స్థాయికి ఎదిగారని అన్నారు. 1891ఏప్రిల్ 14న మహోగ్రం లో జన్మించిన అంబేద్కర్ 32 సంవత్సరాలకే కొలంబియా విశ్వవిద్యాలయం నుంచి పిహెచ్ డి పట్టా సాధించారని అంబేద్కర్ మేధస్సు ను కొనియాడారు. దేశ సంస్కృతిలో అహింసా పరధర్మమని అహింస మార్గం ద్వారానే స్వతంత్రాన్ని సాధించుకున్నామని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ప్రజాస్వామ్య పరిపాలన ప్రజల కొరకు ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వం ను ఏర్పాటు చేసుకుంటూ పరిపాలన కొనసాగిస్తున్నామని ఆమె అన్నారు. అంబేద్కర్ ప్రజాస్వామ్య పరిపాలనకు యువత మేధావులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అంబేద్కర్ మహా మేధావి, ప్రఖ్యాతి గాంచిన విఖ్యాతి సంఘసంస్కర్త, ప్రజాస్వామ్యవేత్త, న్యాయ శాస్త్రవేత్త అని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. భారత రాజ్యాంగం రూపకల్పనకు అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల18 రోజులు శ్రమించి రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారని, అంబేద్కర్ సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు.అనంతరం ఎమ్మెల్యే భర్త రాజారామ్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను ఝాన్సీ రెడ్డి దంపతులను అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కమిటీ సభ్యులు గజమాల తో సన్మానించారు. ఈ కార్యక్రమనికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్ అధ్యక్షత వహించగా నాయకులు అందె యాకయ్య, ధర్మారపు బిక్షపతి, శ్రీవర్ధ, రాపాక సత్యనారాయణ, రాజేష్, యాకేష్, వలబోజు రమేష్, నా రెడ్డి వెంకట్ రెడ్డి, అందె వెంకన్న, అందె చిన్న సోమయ్య పాల్గొన్నారు.



## కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు దొందు దొందే

**టేకుమట్ల జనవరి 27 ప్రజాజ్యోతి న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీలు దొందు దొందే అని భారతీయ జనతా పార్టీ టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్ అన్నారు. సోమవారం రోజున టేకుమట్ల మండలంలోని ప్రెస్ క్లబ్ లో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటూ ప్రజల అభివృద్ధిని మరిచిపోయారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు సార్వత్రిక ఎన్నికలకు ముందు అనేక అబద్ధపు హామీలు ఇచ్చి సంవత్సరకాలం గడిచినా కూడా వాటిని అమలు పరచడంలో విఫలమైందన్నారు. అదేవిధంగా రెండు లక్షల రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ దాన్ని అమలు చేయడంలో రైతన్నలకు అన్యాయం చేసిందన్నారు. కొంతమంది రైతులకు రుణమాఫీ కాక అప్పుల ఊబిలో కూరుకుపోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని పూర్తిస్థాయిలో అమలు పరచడంలో మాత్రం అట్టడుగు స్థానంలో ఉందన్నారు. రెండు లక్షల పైన ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటనలు చేసి మాట తప్పడం సరైంది కాదు అని అన్నారు. రుణమాఫీ రైతు భరోసా,కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, మహాలక్ష్మి,ఇందిరమ్మ ఇండ్లు,యువవికాసం, చేయూత తదితర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయబోయే పథకాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా ఏ ఒక్క పథకం కూడా అమలు జరగడం లేదన్నారు.గత బిఆర్ఎస్ పది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో అవినీతి పాలనైందని ప్రతి పథకంఅమలుకోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉద్యోగాల కల్పనలో బిఆర్ఎస్ యువతను ఏమాత్రం పట్టించుకోలేదు అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ రాష్ట్రంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు బిఆర్ఎస్ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. స్థానిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని ప్రజలు కోరుకుంటున్నారని జడ్పిటిసి,ఎంపిటిసి, సర్పంచి,వార్డు సభ్యులు,కౌన్సిలర్లు బిజెపి అభ్యర్థులే ఎక్కువ స్థానంలో గెలుపొందుతారని తెలిపారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారుకు అందే విధంగా పాలన చేస్తుందన్నారు.ప్రధాని మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుంది అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి,పీఎంఆవాస్ యోజన,ప్రధానమంత్రి జ్యోతిభీమా యోజన,జీవనరక్ష బీమాయోజన,సంసద్ ఆదర్శ గ్రామ యోజన, పీఎం ముద్ర యోజన, జన్ ధన్ ఉజ్వల భారత్ స్వచ్ఛభారత్ మిషన్ డిజిటల్ ఇండియామిషన్ అటల్ పెన్షన్ యోజన పంటల బీమా పథకం తదితర అనేక సంక్షేమ ఆయుష్మాన్ భారత్ దేశవ్యాప్తంగా అమలు చేస్తూ ప్రజలకుఅన్ని విధాల బిజెపి ప్రభుత్వం మేలు చేస్తుందన్నారు. 2027 లో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు శ్రీపతి రవి,మండల నాయకులు చిట్యాల విజయ్ కుమార్, బూత్ అధ్యక్షులు కారెట్లపెల్లి సాయి కిరణ్,వెంకటేష్,ఎడ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల ఎమ్మార్పీఎస్ నేతల హర్షం



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 27** ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల ఎమ్మార్పీఎస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో బాణసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు బొల్లి బాబు మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ కు ఎప్పుడో పద్మశ్రీ అవార్డు ఇవ్వాల్సి ఉందనిఆయన చేసిన ప్రజా ఉద్యమాలు ఆరోగ్యశ్రీ వికలాంగుల పింఛను రైతుల కోసం ధర్నాలు చేసిన గొప్ప ప్రజా నాయకుడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ తిక్క సంపత్ సోన్నాయిల వెంకటేష్ కుక్క ముడి లింగయ్య కొంపెల్లి సాంబయ్య సామర్ల సంపత్ పెండ్యాల తిరుపతి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీనగర్ యువకునికి జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ గా ఉద్యోగం



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 27** గణపురం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన కూతురు. సాయి సుజిత్‌హా జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సాధించాడు. బీటెక్ సివిల్ చదివిన సాయి సుజిత్. అసిస్టెంట్ ఇంజనీరింగ్ పరీక్షలు. 2022 లో పరీక్షలు రాయగా అందులో మంచి మార్కులతో పాస్ అయ్యాడు. దీంతో. జె .టి ఓ. జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం సాధించాడు. గాంధీనగర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపి. పిఎంపీ ఎథిక్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు కూతురు రమణ. స్వాతి ల కుమారుడు సాయి సుజిత్ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో కష్టపడి చదివి మంచి ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు ఉపాధ్యాయులు ఆర్ఎంపి పీఎంపీ. వైద్యులు అభినందించారు.

## మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 27.**

సోమవారం రోజున భూపాలపల్లి పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా , భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ (ఎల్. బి) విజయలక్ష్మి మున్సిపల్ కార్యాలయంలోని ప్రత్యేక ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, టి ఓ మానస, టి.పి.ఓ సునీల్ మరియు కార్యాలయ సిబ్బంది అందరూ పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేసి ఆహ్వానం పలికారు.



# ఫిబ్రవరి 2 న ఓరుగల్లు బీసీ రాజ్యాధికార యుద్ధభేరి భారీ బహిరంగ సభకు తరలిరండి

**– రచ్చబండ కాడ రచ్చచేద్దాం.. బీసీ రాజ్యాధికారం సాధిద్దాం..**

**– రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే**



బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతం సతీష్, ఆజాది అంబేద్కర్ సంఘం కొంగర నరహరి, మాదిగ దండోరా నాయకులు కుంటి విజయ్ కుమార్,బీసీ రిజర్వేషన్ పోరాట సమితి కోట్ల వాసుదేవ్,స్థానికులు ఇజ్జగిరి గణేష్ నాయి, చిరుకొండ వీరస్వామి రజక,గుంటుక నవ్య,కోడెటి సుధాకర్, ననగళ్ల జాంగీర్, కళాకారుల బృందం రవి, రాజు, సునీల్,నాగరాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**పర్వతగిరి,జనవరి 27 (ప్రజాజ్యోతి):** బీసీ ఆజాది సైకిల్ యాత్ర కన్వీనర్ బత్తుల సిద్దేశ్వర పటేల్ సైకిల్ యాత్రలో భాగంగా 9వ రోజు పర్వతగిరి మండలకేంద్రం అంబేద్కర్ సెంటర్ లో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించుకుంటే పల్లెలను గెలిచినప్పుడు పార్లమెంటును గెలుస్తామని ప్రజలకు పిలుపునివ్వడం జరిగినది, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ ఫిబ్రవరి 2 ఆదివారం ఆర్ట్స్ కాలేజీ హనుమకొండ ఆచార్య జయశంకర్ ప్రాంగణంలో ఓరుగల్లు బీసీ రాజకీయ యుద్ధభేరి మహాగర్జన బహిరంగ సభ కు పల్లె పల్లె గడపగడప నుండి బీసీ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీల ఆత్మగౌరవమైన రాజ్యాధికార దిశగా బీసీలు బీసీల కోసం రాజకీయ యుద్ధం చేసి రాజ్యాధికారం సాధించుకున్నప్పుడే నిజమైన ఆత్మ గౌరవం అనీ బీసీ కులసంఘాలు మేధావులు యువకులు విద్యావంతులు మహిళలు పెద్దసంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. బీసీ అజాది సైకిల్ యాత్రకు స్థానికులు డి ఆర్ గాదె ఎల్లయ్య పటేల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సైకిల్ యాత్ర హిందూ

# మస్జిద్ ఏ ఫాతిమ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం


**గణపురం ప్రజాజ్యోతి జనవరి 27**



గణపురం మండల కేంద్రానికి చెందిన వోల్వో డ్రైవర్ అన్వర్ పాషా ఇటీవల ఓసి త్రీ లో జరిగిన ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబానికి సోమవారం మండల కేంద్రంలోని మజీద్ ఏ ఫాతిమా నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో రూ.31,000 వేల ఆర్థిక సహాయాన్ని అన్వర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం అన్వర్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటి అసోసియేట్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్ రజాక్, కోశాధికారి ఇంకిషాఫ్ అలి, ఉపాధ్యక్షులు సైదుల్ పాషా , షేక్ జాని, సభ్యులు షేక్ ఇబ్రహీం, ఎండి అయ్యూబ్ షేక్ యాకూబ్ లు పాల్గొన్నారు.

# ఘనంగా రాజా రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రాయపర్తి ,జనవరి 27, ప్రజా జ్యోతి.**





రాయపర్తి మండల కేంద్రంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సోమవారం ఘనంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి తనయుడు రాజా రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని రాజా రామ్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ ను కట్ చేశారు . ఈ వేడుకలలో రాజారాం మోహన్ రెడ్డి తల్లిదండ్రులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఝాన్సీ రాజేందర్రెడ్డి పాల్గొన్నారు. రామ్మోహన్ రెడ్డి జన్మదిన నీ పురస్కరించుకొని రాయపర్తి పోలీస్ స్టేషన్ సిబ్బందికి మండల కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం కోసం ఒక లక్ష రూపాయల చెక్కును పోలీసులకు అందించారు.అనంతరం ఆమె మాట్లాడుతు మండల కేంద్రంలో మహిళల రక్షణ కోసం అలాగే అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ముఖ్యమైన కూడలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా మీద అభిమానంతో రాజారాం మోహన్ రాయ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం సంతోషకరమన్నారు వారికి తన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోతిరెడ్డిపల్లి గ్రామంలో సోలార్ ప్యానెల్ను ఏర్పాటు చేసి మోడల్ గ్రామంగా తీర్చిదిద్దనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షేపం ఉన్న పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలానికి ఒక గ్రామాన్ని ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డు రైతు ఆత్మీయ భరోసా రైతు భరోసా కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియని ఆమె అన్నారు. మార్చి 31 లోగా వాగ్దానం చేసిన పథకం.





# 25 వ వార్డు అభివృద్ధిపై మాజీకౌన్సిలర్ శ్వేత పత్రం విడుదల చేయాలి.


**సీపీఐ నేత క్యాతరాజు సతీష్ డిమాండ్ .**

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 27:** గత ఎన్నికల్లో సి.పి.ఐ బీఫామ్ మీద గెలిచి అభివృద్ధి పేరిట అధికార పార్టీలోకి మారిన 25 వ వార్డు మాజీ కౌన్సిలర్ సజ్జనపు స్వామి ఏం అభివృద్ధి చేశారో, ఆ అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 25 వార్డు ఇంచార్జ్ క్యాతరాజు సతీష్ డిమాండ్ చేశారు.స్థానిక కొమురయ్య భవన్లో జరిగిన %ఎజూఅ% 25 వ వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశంలో.. క్యాతరాజు సతీష్ మాట్లాడుతూ.. సిపిఐ బీఫామ్ మీద గెలిచి సంవత్సరం కాకముందే అప్పటి అధికార పార్టీ బి.ఆర్.ఎస్ లోకి అభివృద్ధి పేరిట పోయి ఏం అభివృద్ధి చేయకుండా తన అభివృద్ధే లక్ష్యంగా పనిచేయడం జరిగిందన్నారు.. కాలనీలోని సమస్యలు పట్టించుకోకుండా ఐదు సంవత్సరాలు గడిపారన్నారు.. వార్డులో ఉన్న నీళ్ల సమస్య, అంతర్గత రోడ్ల సమస్య, సెల్ టవర్ ను తొలగించడం, ప్రజల సమస్యలు పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం అవడం జరిగిందన్నారు.. ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎంత మందికి డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పించారో, ఎంతమందికి పెన్షన్లు ఇప్పించారో, నీటి సమస్య తీర్చడానికి ఎన్ని బోర్లు వేయించారో, ఎన్నిసార్ల వాటర్ ట్యాంకర్లు పంపించారో, ఇవన్నీ కాలనీ ప్రజలకు తెలియజేయాలన్నారు.. ఎవరైనా సమస్య చెప్పుకుందామని అనుకుంటే అందుబాటులో లేని పరిస్థితి ప్రజలకు కలిగిందన్నారు. సిపిఐ పార్టీ బి పామ్ మీద గెలిచి అప్పటి అధికార పార్టీ టిఆర్ఎస్ లోకి వెళ్లి తర్వాత రమణారెడ్డి ఓడిపోయిన తర్వాత మళ్లీ అధికార పార్టీ కావాలి కనుక కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నికల్లో వ్యతిరేకంగా ప్రచారం చేసి కాంగ్రెస్ అధికారంలోకీ రాగానే.. మళ్లీ కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగిందన్నారు.. పార్టీలు మారిన మీరు ఏమి అభివృద్ధి చేశారో కాలనీ ప్రజలకు తెలియజేయాలని సిపిఐ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో 25వ వార్డు సిపిఐ సహాయ కార్యదర్శులు.. గోనెల తిరుపతి, యాకూబ్ పాషా, వెంకటేశ్వర్లు, శివ, పాష, బిల్ సింగ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు జిల్లా కేంద్రంలో ఘనంగా

# ఎలక్ట్రిషన్ డే వేడుకలు

**జెండా ఆవిష్కరించిన క్రాంతి కుమార్**

**భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి జనవరి 27.** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అసోసియేషన్ అధ్యక్షులు అమృత క్రాంతి కుమార్ హాజరై యూనియన్ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ , భూపాలపల్లిలో అనుభవం కలిగినటువంటి, ఐడీ కార్డు కలిగిన ఎలక్ట్రిషన్లతో పనులు చేయించుకోవాలని కోరారు. యూనియన్ నిర్ణయించిన ధరల ప్రకారం ప్రతి ఒక్క ఎలక్ట్రిషన్ కట్టుబడి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ , సభ్యులు నరేష్ విజయ్ అశోక్ శ్రీనివాస్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే జీఎం ను కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





ఎమ్మెల్యేలు కడియం, నాయిని.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 27, ప్రజా జ్యోతి.** రైల్వేస్టేషన్ నుండి బోడగుట్ట వైపున ఫుట్ ఓవర్ బ్రిడ్జిని, రైల్వే స్టేషన్ సమీపంలో రోడ్డు అండర్ బ్రిడ్జిని మంజూరు చేయాలని కోరారు. సికింద్రాబాద్ రైల్వే భవన్ లో సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ జీఎం అరుణ్ కుమార్ జైన్, డీజీఎం ఉదయ్ నాథ్ కోట్లతో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య సమావేశం అయ్యారు. ఖాజీపేట రైల్వే డివిజన్ మరియు కాజీపేట ఆవరణలో నూతన బస్ స్టాండ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. రెండో అతిపెద్ద నగరమైన వరంగల్ నుంచి హైదరాబాద్ వెళ్ళాలంటే కాజీపేట మీదుగా వెళ్లాల్సి ఉంటుందని ప్రజా రవాణా దృష్ట్యా ప్రజలు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బోడగుట్ట ప్రాంతానికి దాదాపు ఒక కి.మీ దూరంలో ఉన్న ప్రసిద్ధ దర్గా "హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ ఉందని తెలిపారు. భారతదేశం నలుమూలల నుండి వేలాది మంది ప్రజలు ఈ దర్గాను సందర్శిస్తారని తెలియజేసారు. రైల్వేస్టేషన్ నుండి బోడగుట్ట వైపున ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మరియు రైల్వే సమీపంలోని రోడ్డు అండర్ బ్రిడ్జిని మంజూరు చేయాలని రైల్వే జీఎం గారిని అభ్యర్థించారు. ఖాజీపేట ప్రజల కోరిక కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ సందర్భంగా పై అంశాలపై జీఎం అరుణ్ కుమార్ జైన్ గారు సానుకూలంగా స్పందింస్తూ కాజీపేటలో బస్టాండ్ నిర్మాణానికి స్థల కేటాయింపు విషయాన్నీ పరిశీలిస్తానని, అలాగే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ మరియు రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అతి త్వరలో మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 27, ప్రజా జ్యోతి.** పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. హనుమకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో మండల పరిధిలో అనారోగ్యానికి గురై ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తు చేసుకోగా వచ్చిన 41 మంది లబ్ధిదారులకు సుమారు 11 లక్షల 34వేల 500 రూపాయల విలువ చెక్కులను నేడు పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరమని గతంలో ఎమ్మెల్యేలు, ఎంపిల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని నేడు లబ్ధిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలకు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డం సాయి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆత్మకూరు వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రూపిరెడ్డి సాయిరెడ్డి, కంటెస్టెడ్ జడ్పీటీసీ పోలేపల్లి బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గంటా నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, రాయపురం సాంబయ్య, పోలేపల్లి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన చల్లా ధర్మారెడ్డి



**పరకాల, జనవరి 27, ప్రజా జ్యోతి.** పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి సోమవారం రోజు ఉదయం మరణించగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలలోని వెంకట్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని చూసే కాంగ్రెస్ లో చేరికలు

**- కాంగ్రెస్ తోనే బడుగు బలహీనులకు న్యాయం**

**- ఎమ్మెల్యే రామచంద్రనాయక్ సారథ్యంలో అభివృద్ధి పథంలో నియోజకవర్గం**

**- కాంగ్రెస్ జిల్లా నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి**



**మరిపెడ,జనవరి27(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న సంక్షేమాలు చూసి కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీనులకు న్యాయం చేకూరుతుందని వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్లోకి వస్తున్నట్లు కాంగ్రెస్ జిల్లా నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి అన్నారు.సోమవారం మరిపెడ మండలం ఎడ్జెర్ల గ్రామానికి చెందిన60 మందికి పైగా వివిధ పార్టీల కార్యకర్తలకు ఆయన స్వగృహంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా శ్రీ రంగారెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని,పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.ఎమ్మెల్యే రామచంద్రనాయక్ సారథ్యంలో డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని,అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమాలు అందిస్తూ ముందు సాగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డు పథకాలను నిరుపేదలకు నిజమైన అర్హులకు చేకూర్చాలని,పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ మరువదు అని గుర్తుచేశారు.రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గోపి మధుసూదన్,ఉపాధ్యక్షుడు అర్వపల్లి బిక్షం,మాజీ సర్పంచ్ అనూష వెంకన్న, గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి చల్లా పరామర్శ



**శాయంపేట జనవరి 27 ప్రజా జ్యోతి:** మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన గోలి నారాయణ రెడ్డి మృతి చెందాడు విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం మృతుడి నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తన వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# స్నేహితురాలికి ఆర్థిక సహాయం



**శాయంపేట జనవరి 27 ప్రజా జ్యోతి :** మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన ఎండి అబేద గత కొంతకాలంగా అనారోగ్య కారణంగా హైదరాబాదులోని నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొంది తమ నివాసానికి వచ్చింది. విషయం తెలుసుకున్న తనతోపాటు చదువుకున్న పదవ తరగతి మిత్రులు 2003-04 బ్యాచ్ మరియు ఉపాధ్యాయులు కలిసి 18,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల కాలంగా అప్పటి మిత్రులం ఉపాధ్యాయులు కలిసి ఒక వాట్సాప్ గ్రూపును క్రియేట్ చేసుకున్నామని తద్వారా మంచి చెడులను గ్రూపులో తెలియపరిస్తే అందుకు అనుగుణంగా మిగతా మిత్రులు ఉపాధ్యాయులు స్పందిస్తూ వారికి తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమాదేవి ప్రశాంత్ కర్ణాకర్ రాజు పునేష్ నాగేశ్వరరావు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగికి సన్మానం

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 27,** మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం ఇన్చార్జ్ గంగాధర్ రాజు ఉత్తమ ఉద్యోగిగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సమక్షంలో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ చేతిలో మీదుగా ప్రశంస పత్రం పొందడం పట్ల సోమవారం సివిల్ సప్లై గోదాం నందు హమాలీలు రాజుకు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో హమాలి అధ్యక్షులు సరికొమ్ముల సురేష్ కార్మికులు కట్కూరి కుమార్ శిరపాక నాగరాజు కట్కూరి శ్రీనివాస్ దాసర పు సృజన్ కుమార్ మొలుగూరి ఐలయ్య బండారి మధుకర్ పాల్గొన్నారు



# సిపిఎస్ ను రద్దుచేయాలని నిరసన వినతిపత్రం

**మంగపేట, జనవరి 27(ప్రజా జ్యోతి ):** పిఆర్టియు టి ఎస్ మంగపేట మండల శాఖ అధ్యక్షుడు చందా భద్రయ్య ఆధ్వర్యంలో సోమవారం భోజన విరామ సమయంలో తహసిల్దార్ మంగపేట కార్యాలయంలో యూనిఫైడ్ పెన్షన్ స్కీం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేరకుండా ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసి ఉపాధ్యాయ ,ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీమును అమలు పరచాలని నిరసన తెలియజేసారు. అనంతరం తాహశీల్దార్ మంగపేట కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పార్థసారథి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు మండలశాఖ అధ్యక్షులు చందా భద్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఉపాధ్యాయ ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి, కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఏప్రిల్ ఒకటి 2025 నుండి అమలు చేయబోతున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ లో చేరకుండా పాత పెన్షన్ స్కీమును ఉపాధ్యాయ ఉద్యోగులకు అమలు పరచాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మద్దెల నాగేశ్వరరావు,



అసోసియేట్ అధ్యక్షులు చేరాల రాజేశ్వరరావు, మహిళా ఉపాధ్యక్షురాలు మాధురి దేవి, ఉపాధ్యక్షులు ఎస్ క్రాంతి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కాసర్ల రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్క నర్సింగా రావు ,మాజీ ప్రధాన కార్యదర్శి చింత లక్ష్మీనారాయణ, సీనియర్ కార్యకర్తలు జె.వెంకటేశ్వర్లు, సునీత ,రాజు పాల్గొన్నారు.

## బండ పెల్లి వెంకటయ్య మృతి తీరని లోటు

**మాజీ ఎం.పీ.పీ అనిమిరెడ్డి.**

**రాయపర్తి ,జనవరి 27, ప్రజా జ్యోతి.**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండ పల్లి వెంకటయ్య సోమవారం అనారోగ్యంతో మరణించగా వెంకటయ్య పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని ఓదార్చిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, గొల్లపల్లి సదా శ్రీను,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పాము మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



# రమణక్క పేటలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక దందా

**క్వారీ ఒకదగ్గర నిర్వహణ ఒకదగ్గర**

**సొసైటీ పేరుతో పర్మిషన్ పట్టా క్వారీలో ఇసుక తొలకం**

**ప్రభుత్వ నిబంధనలు పాటించని క్వారీలను మూసివేయలి.**

**ఏఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్లసుమన్**

**మంగపేట, జనవరి 27(ప్రజా జ్యోతి ):**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని రమణక్క పేట గ్రామ పంచాయతీ పరిధిలో కొమురం భీమ్ ఇసుక సొసైటీ పేరుతో క్వారీ నిర్వహణ జరుగుతుంది ఇక్కడే వాడగూడెం పేరుతో రమణక్క పేట రెవెన్యూ పరిధిలోని పట్టా ఇసుక క్వారీ నిర్వహణ జరుగుతుంది. దీనినే ఆసరగా చేసుకున్న రెయిజింగ్ కాంట్రాక్టర్ వెంకటాద్రి,నరేందర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి, రవి చౌదరి, అధికారంలో ఉన్న కొందరు రాజకీయ పెద్దలను ఉపయోగించుకొని మాకు ఇసుక దందాలో ఏవరు అడ్డులేదని రమణ క్క పేట సొసైటీ పేరుతో ఆన్ లైన్ పెట్టించుకొని పట్టా క్వారీలోని ఇసుకను ప్రతి రోజు దొంగచాటుగా పంపిస్తున్నరు క్వారీల నిర్వహణ మీద టీఎస్ఎం డీసీ అధికారుల పర్యవేక్షణ లేకపోవటంతో దందాకు అడ్డేలేకుండా పోయింది .వాస్తవానికి రమణక్క పేట సొసైటీకి గోదావరినుండి స్టాక్ పాయింట్ కు ఇసుక తొలకానికి ఈసీ పర్మిషన్ లేకున్నా రాత్రి సమయంలో భారీ వాహనాలు భారీ యంత్రాలతో ఇసుక తొవ్వకాలు జరుపుతున్నారు.అదేవిధంగా పట్టా క్వారీలో ఏటువంటి నిబంధనలు



పాటించకుండా లోతైన గోతులు తీసి ఇసుక తొలకలు జరుపుతున్నారు. గోదావరిలో పట్టా భూములలో ఇసుక మెట వేస్తే అయొక్క ఇసుకను తొలగిస్తే మళ్ళీ పంట వేసుకునే అవకాశం ఉంటేనే ఇసుక తవ్వకాలు జరపడానికి పర్మిషన్ ఇవ్వాలి కానీ ఎటువంటి నిబంధనలు పాటించటం లేదు.ఇకనైనా ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి నిబంధనలు పాటించని సొసైటీని పట్టా క్వారీ మీద విచారణ జరిపి ఆపాలని నిర్వహణదారుల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ లిబరేషన్ ఫోర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల సుమన్ అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వర్ధన్నపేట మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ గా జిల్లా అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి

**వర్ధన్నపేట జనవరి 27 (ప్రజా జ్యోతి):**

తెలంగాణలోని 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్ల పదవీకాలం ముగిసింది. నేటి నుంచి ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లాయి. ఆదివారం పదవీకాలం ముగియటం తో. అర్ధరాత్రి నుంచి ప్రత్యేక పాలన మొదలైంది. తెలంగాణలో 2020 జనవరి 22న మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారు. అదేనెల 27న ఆయా మున్సిపాలిటీలు, కార్పొరే షన్లలో కొత్త పాలకమండళ్లు



ఏర్పాటయ్యాయి. ఆదివారం నాటికి ఐదేళ్లు పూర్తి కావటంతో. ప్రత్యేక అధికారులను నియమిస్తూ రాష్ట్ర మున్సిపల్, పట్టణా భివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. వర్ధన్నపేట మున్సిపాలిటీకి స్పెషల్ ఆఫీసర్ గా వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) జి.సంధ్యారాణిహా సోమవారం బాధ్యతలు స్వీకరించారు...

## వేల గొంతుకలు లక్ష డప్పు చప్పుళ్ళు జయప్రదం కై విరాళాల సేకరణ..



**భీమదేవరపల్లి జనవరి 27 ప్రజా జ్యోతి**

ఫిబ్రవరి 7న హైదరాబాదులో మాదిగ రిజర్వేషన్ లకు అనుకూలంగా చేపట్టనున్న వేల గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమం జయప్రదం కై ముల్కనూర్ దళిత సంఘాలు ఇంటింటికి విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత జాతి అభ్యున్నతి కోసం వర్గీకరణ పోరాటాన్ని ముందుకు తీసుకెళుతున్న మందకృష్ణ మాదిగ పోరాటాన్ని గుర్తించి పద్మశ్రీ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ అనుకూలంగా జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి అయ్యే విషయాన్ని ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛందంగా ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ ప్రెస్ కొమరయ్య, మాడుగుల అశోక్, మాడుగుల గోపి, ఎల్తూరి ప్రేమ రాజ్, మాడుగుల తిరుపతి, స్వామి, వేణు, రాజు,శంకర్ , కండి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఈవెంట్స్ పేరుమీద జరుగుతున్న ఫైర్ వర్క్స్ కార్యక్రమాలను రద్దు చేయాలి

**భీమదేవలపల్లి జనవరి 27 ప్రజా జ్యోతి...**

హుస్సేన్ సాగర్ లో ఈవెంట్స్ పేరు మీద జరుగుతున్న ఫైర్ వర్క్స్ కార్యక్రమాలను రద్దు చేయాలని టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కోరారు.ఈనెల26 జనవరి రోజున హుస్సేన్ సాగర్ వద్ద జరిగిన హారతి కార్యక్రమంలో ఫైర్ వర్క్స్ కార్యక్రమం మూలంగా గాయపడిన టూరిజం ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉచితంగా వైద్య సహాయం అలాగే సెలవులు ఇవ్వాలని వాటితో పాటు గాయపడిన ప్రతి కార్మికుడికి నష్టపరిహారం రూ. 10లక్షలు ఇవ్వాలని తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు వి.యస్.బోస్, ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి డిమాండ్ చేశారు. అలాగే హుస్సేన్ సాగర్ లో జరుగుతున్న ఏలాంటి ఈవెంట్స్ అయినా వాటిలో ఫైర్ వర్క్స్ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. ఈ ప్రమాదంలో మహేందర్ అనే కార్మికుడు ప్రాణాలకు తెగించి ధైర్యంతో స్పీడ్ బోట్లు నడిపి అనేక మందిని కాపాడటంలో అతను చూపిన చొరవకు అభినందనలు తెలిపారు. మహేందర్ మరియు ప్రేం అనే కార్మికుడు గాయాలతో ఔట్ పేషెంట్గా చికిత్స పొందుతుండగా, ప్రణీత్ , అని సునీత్ అనే కార్మికులు యశోధ సికింద్రాబాద్ హాస్పటల్లో ఇన్ పేషెంట్స్ గా చికిత్స పొందుతున్నారని అన్నారు. వీరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని, ఫైర్ వర్క్స్ కాంట్రాక్ట్ తీసుకున్న వ్యక్తికి 90శాతం కాలి చావుతో పోరాడుతున్నాడని, అదే విధంగా కాంట్రాక్ట్ తరఫున ఫైర్వర్క్స్ వచ్చిన ఒక వ్యక్తి అసలు జాడతెలియటం లేదన్నారు. ఇలాంటి సంఘటనపై టూరిస్టు యాజమాన్యం అలాగే రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా యూనియన్గా డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించటానికి హుస్సేన్ సాగర్లో ఫైర్ కార్యక్రమాలను, ప్రైవేటు వ్యక్తులను నిషేధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడిసి యాజమాన్యం ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వరాదని విజ్ఞప్తి చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణులకు సముచితస్థానం కల్పించాలి..

**–విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు బండ్లోజు నరసింహాచారి**

**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలంలోని గవిచర్ల గ్రామంలోని విశ్వబ్రాహ్మణ విజ్ఞాన పీఠం కమ్యూనిటీ హాల్ నందు సోమవారం జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం సమావేశమై నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండ్లోజు నరసింహచారి మాట్లాడుతూ..విశ్వబ్రాహ్మనులు రాజకీయంగా చాలా వెనుకబడి ఉన్నారని,సామాజికంగా,ఆర్థికంగా కూడా వెనుకబడి ఉన్నారని చెప్పారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో అన్ని పార్టీలు సముచిత స్థానం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి సతీష్ కుమార్,జిల్లా కోశాధికారి సదాశివుడు,సంగెం మండల అధ్యక్షుడు కాగితాల జగన్నాథచారి,మండల ప్రధాన కార్యదర్శి రాసమల్ల కోదండరాములు,గ్రామ కుల సంఘం అధ్యక్షుడు తుమ్మలపెల్లి ప్రసాద్,కార్యదర్శి వజ్జకేశవుల రాజు,కోశాధికారి సుద్దోజు శ్రీనివాస్,సభ్యులు సుద్దోజు ప్రసాద్,బేరోజు శశిధర్,కొక్కొండ ప్రశాంత్,వజ్జకేశవుల వీరబ్రహ్మం,తదితరులు పాల్గొన్నారు



## మా ఊరికి బస్సు వేయండి..ఎమ్మెల్యేను కలిసిన కొత్తగూడెం గ్రామస్తులు

**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలంలోని కొత్తగూడెం గ్రామ పంచాయతీ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో గ్రామస్తులు ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .మండలంలో కొత్తగూడెం గ్రామానికి బస్సు లేకపోవడంతో ఆ గ్రామ ప్రజలు మండల కేంద్రానికి రావాలన్న ఆటోల కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.కొత్తగూడెం గ్రామానికి ఎప్పటినుండో వరంగల్ ఖిలా వరంగల్ నుండి కాట్రపల్లి సంగెం తిమ్మాపురం మీదుగా,మా గ్రామం నుండి వరంగల్ కు హన్మకొండ డిపో వారు బస్సు నడిపేవారు అని కరోనా సమయంలో బస్సును రద్దు చేశారంటే ఇప్పటివరకు మళ్లీ బస్సును పునరుద్ధరించలేదని కొత్తగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి చేరాలు యాదవ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు సోమవారం రోజున పరకాల ఎమ్మెల్యే ను కలిసి మల్లి మా గ్రామానికి బస్సును నడిపించాలని కోరారు.కొత్తగూడెం గ్రామం నుండి కాలేజీ చదువుల కోసం అటు వరంగల్ ఇటు మండల కేంద్రమైన సంగెం కు విద్యార్థులు వెళ్తూ ఉంటారు.బస్సు సౌకర్యం లేకపోవడంతో కాలేజీ



విద్యార్థులు వ్యయప్రయాసలకు ఓర్చి కళాశాలకు వెళుతుంటారని గ్రామస్తులు అంటున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిందని మా గ్రామ మహిళలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో మా గ్రామ మహిళలకు ఆ ఉచిత సౌకర్యం అందుబాటులోకి రావడం లేదని గ్రామస్తులు అంటున్నారు.మా గ్రామ పంచాయతీ అయిన కొత్తగూడెం గ్రామానికి రద్దయిన బస్సును మళ్లీ పునరుద్ధరించాలని గ్రామ ప్రజల ప్రయాణ ఇక్కట్లను రూపుమాపాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఏది ఏమైనా పరకాల ఎమ్మెల్యే కొత్తగూడెం గ్రామానికి మల్లి బస్సును పంపిస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే ను కలిసిన వారిలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు నానుమాస రాజు,ఇందిరమ్మ కమిటీ మెంబర్ తోట రాజమౌళి,యూత్ ప్రెసిడెంట్ వాసం రాజీవ్,నానుమాస యాకయ్య,అల్లాడి రామచందర్,ఉన్నారు

## కొండాపురం చెన్నకేశవ స్వామి దేవాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు.

**రాయపర్తి, జనవరి 27, ప్రజా జ్యోతి.**

పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల కుమారుడు పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి భర్త హనుమాండ్ల రాజా రామ్ మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని సోమవారం రాయపర్తి మండలంలోని కొండాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు మాదారపు అశోక్ ఆధ్వర్యంలో శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ, ఉచిత హెల్త్ క్యాంప్ మరియు అన్నదాన కార్యక్రమానికి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు ఎమ్మెల్యే యశస్విని – రాజ రామ్మోహన్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా హెల్త్ క్యాంప్ కి హాజరైన సందర్భంలో గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరీక్షించిన డా. రాజేందర్ రెడ్డి. ప్రతి ఒక్కరి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని డాక్టర్లతో మాట్లాడి వారికి కావాల్సిన మందులను అందించారు. అనంతరం చెన్నకేశవ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని పండితుల వేద ఆశీర్వచనం తీసుకుని, గ్రామంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని వేడుకున్నారు. పార్టీ నాయకులు, గ్రామ ప్రజల ఆద్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో రాజా రామ్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసిన తదుపరి గ్రామ ప్రజలతో కలిసి సహా పంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు మాదారపు అశోక్ మరియు పెండ్యాల వంశీ కృష్ణ తో పాటు గ్రామ కార్యకర్తలందరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.



## కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

**– పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతిపత్రం అందజేత**

**వాజేడు, జనవరి 27, ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వం సిపిఎస్(కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం)ను రద్దు చేసి దాని స్థానంలో తీసుకురాబోయే యుపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఓపిఎస్(ఓల్డ్ పెన్షన్ స్కీం)ను పునరుద్ధరించాలని వాజేడు తహసిల్దార్ శ్రీనివాస్ కు పిఆర్టియు టీఎస్ వాజేడు మండల శాఖ అధ్యక్షుడు పోరిక స్వరూప్ సింగ్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు కావలసిన ఓపిఎస్(ఓల్డ్ పెన్షన్ స్కీం)ను పునరుద్ధరించాలని, ఉద్యోగి తన పదవి విరమణ అనంతరం పెన్షన్ తీసుకుని సంతోషంగా గడిపే విధంగా ఉండాలన్న పిఆర్టియు టిఎస్ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు ఓల్డ్ పెన్షన్ అమలు చేయాలని వినతి పత్రంలో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు, పిఆర్టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం, ములుగు జిల్లా ఎన్నికల కన్వీనర్ కంచు ప్రభాకర్, వాజేడు మండల ప్రధాన కార్యదర్శి ఆక దామోదర్, మండల సెక్రెటరీ నునావత్ రాజేష్, సంతోష్, చంద్రశేఖర్, పోరిక రవి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



## యువ కవి రచయిత గూడూరు లెనిన్ ను సన్మానించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి జనవరి27( ప్రజా జ్యోతి )** లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ ప్రముఖ కవి రచయిత పొట్లపల్లి శ్రీనివాస్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం యువ కవి,రచయిత సేవ్ పాలకుర్తి ఫోరం నియోజకవర్గ అధ్యక్షు లు గూడూరు లెనిన్ ను శాసన సభ్యులు మామిడాల యశస్విని రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కవులకు రచయితలకు పుట్టినిల్లు పాలకుర్తిలో యువ కవులు మంచి రచనలు చేసి ఈ ప్రాంత గొప్పతనాన్ని, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి సభ్యులు, పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీ రాపాక విజయ్, రాపోలు సత్యనారాయణ సీనియర్ జర్నలిస్ట్ మార్గం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ ఐక్య సాధన సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**కొడకండ్ల / జనగామ, జనవరి 27 ( ప్రజా జ్యోతి ) :** గౌడ ఐక్య సాధన సమితి 2025 నూతన సంవత్సర క్యాలెండరును సోమవారం మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ భవనంలో కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి వెంకన్న గౌడ్, జిల్లా అధ్యక్షుడు తండ రమేష్ గౌడ్, సొసైటీ అధ్యక్షుడు దేశగాని శ్రీశైలం గౌడ్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లాకు సర్దార్ సర్వయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్ మీద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నెలకొల్పాలని




చెట్టు పై నుండి పడి చనిపోయినా ఇంకా మంజూరు కాని ఎక్స్ గ్రేషియా10లక్షల రూపాలయల నిధులు విడుదల చేయాలనీ,చాలా మంది గౌడ వృత్తి దారులు చెట్టు పై నుండి పడి వికలాంగులు అయినా వారికీ కూడా తక్షణ సహాయం 25.000.వేలు వెంటనే విడుదల చేయాలని ప్రతి గౌడ సొసైటికి 5 ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి జిల్లాఉపాధ్యాక్షుడు ఎలికట్టే కిషన్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలికట్టే సోమన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం సతీష్ గౌడ్, గౌడ నాయకులు పల్లె ఉపలయ్య గౌడ్, నర్మెట్ట శ్రీనివాస్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ బాల్నే వెంకన్న గౌడ్, ఎల్లికట్టే శ్రీను వాస్ గౌడ్, ఏడునూతుల సొసైటీ అధ్యక్షుడు దేశగాని సైదులు గౌడ్, పల్లెసోమయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కప్పల శ్రీనివాస్ గౌడ్, దూపటి వెంకన్న గౌడ్, పనుస చంద్రమౌళిగౌడ్ తదితర గౌడ నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

హైదరాబాద్ లోని నంది నగర్ లో మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న తన రాజకీయ గురువు అయిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి పుష్పగుచ్చం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. జంపన్న మీరు చేసే సేవా కార్యక్రమాలు బాగున్నాయని హర్షం వ్యక్తం చేశారు.రాబోవు రోజుల్లో ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జంపన్నతో పాటు గుండారపు రాజు గంగపుత్ర,బాధవత్ రాజ్ కుమార్,విక్రమ్ యాదవ్, అన్నారపు నాగార్జున, ములుగు రాజన్న,వేణు గోపాల్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- ప్రజావాణికి 38 దరఖాస్తులు**
**- నాలుగు పథకాల విజయవంతంగా అమలకు అధికారుల కృషి ప్రశంసనీయం**
**- గ్రామసభల నిర్వహణలో ప్రజల సహకారంపై హర్షం వ్యక్తం**
**- మేడారం మినీ జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలి**
**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** పెండింగ్ లో ఉన్న ప్రజా వాణి అర్జీలను వచ్చే వారం లోగా పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు.సోమవార ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 38 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు.వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.నేటి ప్రజావాణి కార్యక్రమంలో 38 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 08గృహనిర్మాణ శాఖకు 07, పెన్షన్ కొసం 01, ఉపాధి కల్పనకు 02 ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ..జిల్లాలో ప్రతిష్టాత్మక 4 పథకాలైన రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాము లైన గ్రామస్థాయి నుండి జిల్లాస్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలను అభినందనీయం అని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ,21 నుండి 24వరకు గ్రామ సభలు నిర్వహణలో ప్రజల సహకారంపట్ల హర్షం వ్యక్తం చేశారు.ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఆశయంమేరకు ప్రతి ఒక్క ఉద్యోగి కృషి ప్రశంసనీయమని,భవిష్యత్ లో కూడా ఇలాంటి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు.సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని,అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుడంలో ఒక టీంగా ప్రతి ఒక్కరూ కలిసి ఐకమత్యంతో వ్యవహరించాలని అన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని,అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వాదమని తెలిపారు.ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌళిక సౌకర్యాలు ఏర్పాటు చేసి జాతర విజయవంతం చేయడానికి కృషిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్,వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బండారుపల్లిలో క్రైస్తవ మత ప్రచారం

**మత ప్రచారాన్ని అడ్డుకున్న బిజెపి జిల్లా నాయకులు**
**బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు మండలం బండారు పల్లి గ్రామంలో క్రైస్తవులు మతప్రచారం చేస్తున్నారని బండారుపల్లి గ్రామానికి చెందిన ప్రజలు భారతీయ జనతా పార్టీ ములుగు కార్యాలయానికి ఫోన్ చేసి తెలుపగా బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం,ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు బండారుపల్లి గ్రామానికి వెళ్తున్న మధ్యలో బిజెపి కార్యకర్తలకు కూడా క్రైస్తవ మతస్తులు ప్రచార కరపత్రాలు,ఏసు క్రీస్తు బొమ్మతో కూడిన క్యాలెండర్లు ఇస్తున్న సమయంలో జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మతప్రచారం చేయకూడదని మతప్రచారం చేస్తే భారత రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు.ఆయిన కూడా అక్కడ క్రైస్తవ మతస్తులు మేము చెప్పిన మాటలు వినకుండా మత ప్రచారం చేస్తున్నారు.దీంతో వాగ్వాదానికి బిజెపి కార్యకర్తలు దిగడం జరిగింది. అదేగ్రామానికి చెందిన గందర్ల కిషన్,చెంచు స్వాములు ఇద్దరు క్రైస్తవ మతానికి చెందిన సభ్యులను తీసుకొని గ్రామంలో ఉన్న ప్రజలకు క్రైస్తవ మత ప్రచారాన్ని ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు.వాళ్లను చూసి కోపంతో రగిలిపోయిన బిజెపి కార్యకర్తలు వాగ్వాదానికి దిగడం జరిగింది.అక్కడున్న కరపత్రాలు,క్యాలెండర్లను చింపి బండారుపల్లి ఊరు మధ్యలో రోడ్డుపై కాల్చడం జరిగింది.బిజెపి జిల్లా అద్యక్షుడు సిరికొండ బలరాం గ్రామస్తులనుద్దేశించి మాట్లాడుతూ..ఎవరు కూడా అన్యమత ప్రచారానికి లోను కాకూడదని అన్నారు.డబ్బు ఆశ చూపుతో బడుగు బలహీన వర్గాలను అన్య మతస్తులు లోబరుచుకుంటున్నారని అన్నారు.మన దేశం హిందూ భారతదేశం అని అన్నారు. ప్రపంచంలో ముస్లిం దేశాలు 50 పైగా ఉన్నాయని , క్రిస్టియన్ దేశాలు 90 శాతానికి పైగా ఉన్నాయని అన్నారు.ప్రపంచంలో హిందూ భారతదేశం హిందువులకు సంబంధించిన దేశం భారతదేశం ఒకటేనని అన్నారు.మనం భారతీయులమని హిందూ సనాతన ధర్మానికి భారతీయులు చిహ్నం అని అన్నారు.అన్యమతస్థ ప్రచారకులు ఎవరు కూడా గ్రామాలలో తిరగకుండా హిందువులంతా కలిసికట్టుగా పోరాడాలని అన్నారు.మనం భారతీయులం భారత రాజ్యాంగానికి విరుద్ధంగా అన్యమత ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా జిల్లా యంత్రాంగం,పోలీసు యంత్రాంగం పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బండారుపల్లి గ్రామస్తులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గ్రావెల్ తవ్వకాలపై తహసిల్దార్ కు ఫిర్యాదు

**వాజేడు, జనవరి 27, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని భీమవరం ఇసుక ర్యాంప్ కు రహదారి నిర్మించేందుకు అక్రమంగా గ్రావెల్ (మొరం మట్టి) తవ్వకాలు జరుపుతున్నారని వాజేడు తహసిల్దార్ శ్రీనివాస్ కు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డి సోమవారం ఫిర్యాదు చేశారు. ఇసుక ర్యాంప్ కొరకు అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమార్కులు పకృతి సంపదను కొల్లగొడుతూ ప్రభుత్వానికి వేలాది రూపాయల నష్టం తీసుకొస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే విచారణ జరిపి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై ఏటూరునాగారం ఐటిడిఏ పిఓ, జిల్లా కలెక్టర్, ఎడి మైనింగ్ కు కూడ ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.





# గౌడ జనహక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**కాంగ్రెస్ పార్టీలో గౌడ్ అన్నలకు పెద్దపీట : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి / (కొడకండ్ల), జనగామ, జనవరి 27 (ప్రజాజ్యోతి) :** గౌడ జనహక్కుల పోరాట సమితి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రం చౌరస్తాలోని సర్దార్ సర్వాయి పాపన్న తొలి కాంస్య విగ్రహం వద్ద పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమా%శీ%డ్ల ఝాన్సీ రెడ్డి లు గౌడ జన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌడ వృత్తి దారులకు పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కాతమయ్యా రక్షణ కవచం సేఫ్టీ కిట్స్ అందరికీ అందజేస్తామని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ట్యాంకు బండ్ మీద రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి ఏర్పాటు చేస్తామని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరుతో జనగామ జిల్లాకు పేరు పెడతామని అన్నారు. అంతే కాకుండా కుల గణన నివేదిక ఆధారంగా రాబోయే స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగేలా గౌడలకు స్థానిక ఎన్నికలలో అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గౌడ్ అన్నలకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మ్యానిఫెస్టోలో చేర్చిన అంశాలు అన్ని అమలు చేయాలని మిగిలిన వాటిని కూడా త్వరలో అమలు అయ్యేలా చూడాలని రాష్ట్రంలో గౌడ కులవృత్తి మీద నలభై లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారని గౌడ కుల వృత్తి అతి ప్రమాదకరమైనదని ప్రభుత్వం గౌడ్ అన్నలకు అండగా నిలవాలని ఆదుకోవాలని సర్దార్ సర్వాయి పాపన్న పేరుతో జనగామ జిల్లాకు గెజిటు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్, జనగామ జిల్లా అధ్యక్షుడు తాళ్ల సోమనారాయణ గౌడ్ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మెట్ట శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి మండల అధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలగాని యాకయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పులి ప్రభాకర్ గౌడ్ కళ్లెం పరుశరాములు గౌడ్, పులి గణేష్ గౌడ్ బాల్నే వెంకన్న గౌడ్, చెరుకు రాములు గౌడ్ గూడ యాదగిరి గౌడ్, కమ్మగాని యాకయ్య గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, మూల ప్రభాకర్ గౌడ్, మొలుగురి యాకయ్య గౌడ్, జిల్లా యూత్ నాయకులు కమ్మగాని మహేష్ గౌడ్ పూజారి రాజు గౌడ్, పాలకుర్తి మండల యూత్ అధ్యక్షుడు మాదాస హరీష్ గౌడ్, బుర్ర కుమార్ గౌడ్, బత్తినిసురేష్ గౌడ్ , వీరగాని అనిల్ గౌడ్, బండి మదార్ గౌడ్, కమ్మగాని యాకయ్య గౌడ్, కమ్మగాని పరమేశ్వర్ గౌడ్, పూజారి నారాయణ గౌడ్, పూజారి కుమారస్వామి గౌడ్, ఎరుకల సమ్మయ్య గౌడ్,, కోల వేణు గౌడ్ గాధగాని మహేందర్ గౌడ్, పులి సోమరాములు గౌడ్, మెరుగు ఉప్పలయ్య గౌడ్, కమ్మగాని కొమరయ్య గౌడ్, బుడిగ రామ్మూర్తి గౌడ్, నారగాని ఎల్లయ్య గౌడ్, కోల రమేష్ గౌడ్, వీరగాని సురేష్, వెంకన్న, సోమరాములు, లక్ష్మణ్ కోలశేఖర్,తదితరులు పాల్గొన్నారు.